



# తుపాకి

సర్వజిత్

అది పురాతన భవనం కాదు. కట్టి ఇరవై ఏళ్లు దాటి ఉంటుందంతే. అది కట్టినప్పుడు ఎవరో పురప్రముఖుడు ప్రారంభించినప్పుడు వేసి ఉంటారు తెల్లసున్నం. అంతే ఆ తరువాత మళ్లీ దానికి సున్నం కొట్టిన పాపాన పోలేదు.

గోడలన్నీ నల్లగా మాసి ఉన్నాయి. ఒకటి రెండు కిటికీ రెక్కలు ఊడిపోయాయి. తలుపులు కిందకి దిగబడిపోయి, లాగితంతే కాని పడడం లేదు. కొన్ని తలుపులు వంకర్లు పోయాయి. పచ్చి చెక్కమీద చేసెయ్యడం వల్ల ఎండిపోయి షేపులు మారిపోయాయి.

అది ప్రభుత్వ ఆసుపత్రి భవనం. ఏభై గ్రామాలకు చెందిన మండల ఆసుపత్రి. 'మండల ప్రభుత్వ ఆసుపత్రి' అన్న బోర్డు కూడా కొద్దిగా తుప్పు పట్టి, అక్కడక్కడ అక్షరాలు పోయి, ఓ ప్రక్కకి ఒరిగిపోయి ఉంది. ఆ బోర్డు కూడా ఆ భవనం ప్రారంభోత్సవం నాడే పెట్టింది.

ముఖ్యమంత్రి మారినప్పుడు, రాష్ట్రపతి మారినప్పుడు లోపల ఆ ఫోటోలు మార్చారు కాని, బయటి బోర్డు గురించి ఎవరూ పట్టించు కోలేదు.

ఆసుపత్రిముందువరండాలో పేషెంట్లు కూర్చోవడానికి మూడుబల్లలున్నాయి. అందులో రెండు బల్లలు ఒకప్రక్క కూర్చుంటే రెండో ప్రక్క పైకి లేస్తుంటాయి. అందుకే పిల్లలు అప్పుడప్పుడు అటు, ఇటు కూర్చుని పార్కులో ఆడుతున్నట్లు ఆడుకుంటుంటారు. మరో బల్ల ఆరు కాళ్లకి, ఆ మూల ఒకటి, ఈ మూల ఒకటి రెండు కాళ్లు విరిగిపోయాయి. దాని మీద కూర్చున్నవాళ్లు జాగ్రత్తగా కూర్చుని, ఎందుకైనా మంచిదని వెనుకనున్న కిటికీ ఊచని పట్టుకుంటారు.

ఆసుపత్రి ఆవరణలో ఒక మూల ఒక వేపచెట్టు, దాని మధ్యలోంచి ఒక రావిచెట్టూ పెనవేసుకుని ఉన్నాయి. దాని చుట్టూ పగుళ్లు ఇచ్చి, ఒక ప్రక్కన రాళ్లు పైకి వచ్చేసిన సిమెంటు చప్టా ఉంది. అదీ ఆసుపత్రి ప్రారంభోత్సవం నాడు కట్టిందే. అలాగే వరండాలో బల్లలూను.

ఆసుపత్రి నర్సు కృష్ణాబాయి రిటైర్మెంటు దశకి వచ్చింది. అయితే తన పుట్టినతేదీ, తన స్కూలు సర్టిఫికెట్‌లో తప్పుగా చూపబడిందనీ, తనకింకా రిటైర్మెంటు వయస్సు రాలేదు గాక రాలేదనీ, పిటిషన్లు పెట్టుకుని, వాళ్లకాళ్లూ, వీళ్లకాళ్లూ పట్టుకుని, చేయవలసిన పన్లన్నీ చేసి, ఇయ్యవలసినవన్నీ ఇచ్చుకుని, మొత్తంమీద రిటైర్మెంటు తేదీని పొడిగించుకుంది.

కాని, మనిషిని చూస్తే మాత్రం, మేకప్‌లో వయస్సు తెలీదు, మరీ దగ్గరగా చూస్తే తప్ప ! గత పదేళ్లుగా ఆమె ఇక్కడే పనిచేస్తోంది. మధ్యలో రెండుసార్లు ట్రాన్స్‌ఫర్‌లు వచ్చినా, యధావిధిగా వాళ్లకాళ్లూ, వీళ్లకాళ్లూ పట్టుకుని బదిలీ ఆపించుకుంది.

ఇక, కాంపౌండరు కామరాజూ చాలా సీనియరే ఆసుపత్రిలో. నెలలో పదిహేను రోజులు ఆ ఆసుపత్రిలో అతనే డాక్టరు.

వయసు మాత్రం ఏభై ఏళ్లుంటాయి. తల మాత్రం ముగ్గుబుట్టలా నెరసిపోయింది. తెల్ల ఫ్యాంటు, తెల్ల ఖద్దరు షర్టు వేసుకుంటాడు. కుడిచేతి రెండు వేళ్లకీ, ఎడంచేతి మధ్యవేలుకీ ఉంగరాలున్నాయి. గోమేధికం, పగడం ఒకవైపు ఉంగరాలకీ, నీలం మరోవైపు ఉంగరానికీ ఉన్నాయి.

రెండేళ్ల కిందట కామరాజుకి కష్టాలొచ్చాయి. లో క్లాసేకదాని ఓ అమ్మాయి చెయ్యి పట్టుకున్నాడు. అది గొడవయ్యింది. 'రామ ! రామ! జొరం చూడ్డానికి చెయ్యి పట్టుకున్నాను తప్ప.... మరో ఉద్దేశ్యంతో కాదని' ప్రమాణాలు చేశాడు కామరాజు.

'కడుపునొప్పికని వస్తే జొరం చూడ్డం వేటీ'– అని ఆ అమ్మాయి ఎదురు ప్రశ్నించింది. తన సీనియర్ నర్సు కృష్ణాబాయిలాగే వాళ్లకాళ్లూ, వీళ్లకాళ్లూ పట్టుకుని ఆ ధుమారం నుంచి బయటపడ్డాడు. అప్పుడు 'గ్రహస్థితి బాగోలేదురా' అన్నారెవరో. దాంతో సిద్ధాంతి గారి దగ్గరకెళితే, ఆయన ఎంతో ఖర్చుపెట్టించి, గ్రహశాంతి చేయించి, ఆ ఉంగరాలు పెట్టించాడు.

అదీ కామరాజు ఉంగరాల కథ !

> ## జ్వాల
>
> ఊదేస్తే ఎగిరిపోడానికి
> నిప్పంటే
> గచ్చుమీద పేరుకున్న ధూళికాదు
> తుడిచేస్తే పారిపోయే నీరు కాదు
> నందీగ్రామ్‌లో నైతేనేమి
> సింగూర్‌లో నైతేనేమి
> నిప్పు నిప్పే.
> నిప్పును రగిలించనే కూడదు
> రగిలించాక నిప్పు ధూళి
> అందరికీ అంటుకుంటుంది –
> రగిలించిన వాడితో సహా !
> చేతికంటిన ధూళినైతే కడిగేస్తావు
> నిప్పునెలా కడుగుతావు ?
> చల్లార్చడం ఒక్కటే
> సమాధానం – అందుకు
> పరిష్కారం మంచినీళ్ళే మందు !
>
> – మాధవీ సనారా

పోతే ఆ ఆసుపత్రిలో డాక్టరు సురేంద్ర నెలలో పదిహేనురోజులే రోగులకి దర్శన మిస్తారు. పెద్దటౌన్‌లోనో, సిటీలోనో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టరుగా వేస్తే, కాస్త ప్రైవేటు ప్రాక్టీసు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో పార్టు టైమూ చేసుకోవచ్చని ఉబలాటపడ్డాడు గానీ, పట్టా పుచ్చుకున్న ప్రతిడాక్టరూ ముందు కొన్నాళ్లు గ్రామాల్లో వైద్య సేవలందించాలన్న బ్లడీ నిబంధన కారణంగా అక్కడ చేయాల్సి వస్తున్నందుకు కుళ్లిపోతున్నాడు. మకాం మాత్రం టౌనులో ఉంచి పెద్ద బండిమీద వస్తూ పోతుంటాడు.

ఇంకా ఆసుపత్రిలో ఆయాలు, మందులిచ్చేవాళ్లు, టెస్టులు చేసేవాళ్లూ ఉన్నారు గానీ, వాళ్లంతా సినిమాల్లో ఎక్స్‌ట్రా వేషగాళ్ల వంటి వాళ్లు. అంతకు మించి వాళ్ల పాత్ర పెద్దగా ఉండదు.

సమయం ఉదయం ఎనిమిదిగంటలు కావస్తోంది. అప్పటికే పేషెంట్లు వచ్చి చెట్టు కింద చప్టా మీద....వరండాలోని బల్లల మీద కూర్చున్నారు. పరిచయం ఉన్నా లేకపోయినా ఒకరి బాధలు ఒకరు చెప్పుకుంటున్నారు.

"జొరం సంపేత్తాంది.... నిన్నొచ్చిన... మొన్నొచ్చిన... డాట్టరు రాలేదు. కావరాజే ఏవో బిళ్లలిత్తన్నడు. తగ్గిసావట్లేదు.." పక్కామెతో ఒకామె చెప్పుకుని బాధపడుతోంది.

"యేం డాట్టరో... యెప్పుడొత్తడో యెప్పుడెల్లడొ తెల్వదు.... యీ కావరాజుగాడు ఒకటి సెప్తే మరొకదానికిత్తాడు మందు" మరొకామె విసుక్కుంది.

సరిగ్గా ఆసమయంలోనే ఆసుపత్రిలోకి అడుగుపెట్టింది గౌరమ్మ. ఆమె అంత పొడుగు కాదు, అంత పొట్టీకాదు. వడలిపోయిన శరీరం. ఎముకలు లెక్కపెట్టేట్టు చర్మం అతుక్కుపోయి ఉంది. జుట్టు పూర్తిగా నెరవలేదు. కళ్లు లోపలెక్కడో ఉన్నట్లు లోతుకుపోయి ఉన్నాయి... కోటేరు ముక్కు, మనిషిని చూడగానే డెబ్బయ్యేళ్లు పైనుంటాయనిపిస్తుంది. కానీ ఆమె చెప్పే మాటలు బట్టి లెక్కవేస్తే ఆరవై ఏళ్లుంటాయి.

కొంచెం రంగు వెలిసిన నేతచీర కట్టింది. చేతులకి గాని, చెవులకి గానీ, మెడలో గానీ ఏమీలేవు. నుదుటున బొట్టూ లేదు. ఒక్క

మాటలో చెప్పాలంటే విశ్వనాథ వారి శబరిలా ఉంది.

మరో కొత్త పేషెంటు వచ్చిందా అన్నట్లు అక్కడ కూర్చున్న వారు చూశారు. కూర్చున్న వాళ్లలో ఒకళ్లిద్దరు ఆమెను గుర్తు పట్టారు. ఒకామె లేచి వచ్చి గౌరమ్మ చేతులు పట్టుకుని అడిగింది :

"యేటిలా గొచ్చినావ్ తుపాకి పిన్నీ?" అని.

ఆమె పేరు గౌరమ్మే ! కాని ఊళ్లో అంతా ఆమెను 'తుపాకి' అన్న పదం ముందు చేర్చి పిన్ని అనో, అత్త అనో పిలుస్తుంటారు. నిజానికి గౌరమ్మ తన పేరు 'గౌరమ్మ' అన్నది మర్చిపోయి చాలా కాలమయ్యింది. ఊళ్లో అంతా ఆమెను తుపాకి అనే పిలుస్తారు.

అలాగని ఆమె తుపాకులు పట్టుకుని తిరిగే మహిళా దళసభ్యురాలు కాదు. మాజీ నక్సలైటూ కాదు.

ఆ ఊళ్లో చాలామంది అమాయకు లకు, అసమర్థులకు, అబలలకు ఆమె అండ. అరవై ఏళ్ల వయసులోనూ పరుగు పెట్టినట్లు నడవగలదు. ఆమెకు స్వార్థం లేదు. కోరికలూ లేవు.

ఊరు చివర చిన్న తాటాకుల ఇల్లు. ఇంటికి ఆమె ఏనాడూ తాళం వెయ్యదు. గొళ్లెం పెట్టి వెళ్లడమే.

ఆ ఊళ్లో ఎనభై ఏళ్ల ముసలివాళ్లకి తప్ప గౌరమ్మ ఉరఫ్ తుపాకి గురించి ఎవరికీ తెలీదు.

ఆమె భర్త ఏమయ్యాడో, అసలు పెళ్ల య్యిందో లేదో, పిల్లలు పుట్టారో లేదో ఎవరికీ తెలీదు. ఊళ్లో పెద్ద కామందునైనా ఆమె లెక్కచెయ్యదు. తప్పు చేశాడననుకుంటే నడిరోడ్డు మీద కడిగేస్తుంది. ఆమె బాధ భరించలేక ఊళ్లో కొవ్వెక్కిన పెత్తందార్లు ఆమె పీడ వదిలించు కుందామని, ఓ రాత్రివేళ ఆమె ఇల్లు తగల బెట్టించబోతే పదిమందీ పోగయి, వాళ్లని పట్టు కుని, బడితపూజ చేస్తే, వాళ్లు నిజం కక్కేశారు. ఊరు ఊరంతా తిరిగి మరీ అరచి గొడవ చేసింది తుపాకి.

అసలు ఆమెను ఎప్పట్నుంచి ఎవరు 'తుపాకి' అని పిలుస్తున్నారో ఎవరికీ ఖచ్చితంగా

## ఇప్పుడన్నా....!

ఇవన్నీ
సర్వాలే నంటావా?
నాలుగు ఇళ్ళు కొనాలని
దురాశ పడటం
స్తోమత లేకపోయినా
కార్లు కొనాలనుకోవటం

బ్యాంకులో సమృద్ధిగా
డబ్బులు దాచుకోవాలనుకోవటం
బంగారం ధర దిగిపోగానే
నగలు కొనలేకపోయామని బాధపడటం
పిల్లల్ని అమెరికాకి పంపించి
ఒంటరిగా మిగిలిపోవటం
ఇవన్నీ
సర్పాలేనంటావా ?
ఇన్నాళ్ళూ
సర్పాలంటే
పుట్టల్లో, చెట్లల్లో వుండేవే అనుకొన్నాను
మనలోనే పుడతాయనుకోలేదు
మనతోనే వుంటాయనుకోలేదు
ఇప్పుడన్నా
సర్పాలు కాటువేయకుండా చూసుకోవాలి
విషం అంటకుండా బతకాలి.

**– ఆశారాజు**

తెలీదు. నలుగురూ నాలుగురకాల సంఘటనలు చెబుతారు.

ఆమె మాటలు తూటాలాగుంటా యంటారు. ఆ మనిషీ తూటాలాగుంటుం దంటారు....

ఆసుపత్రి ఆవరణలో కొచ్చిన తుపాకీని కిటికీలోంచి చూశాడు కాంపౌండరు కామరాజు. నిదానంగా బయటకు వచ్చాడు. అప్పుడే ఆమెను చూసినట్లు గబగబా దగ్గరకొచ్చి "యేటి తుపాకత్తా. నువ్వొచ్చినవ్?" అనడిగాడు చప్టా మీద కూర్చుంటున్న తుపాకీని.

"పానం బాలేదుర!"

"అట్టనా... కూర్చో పావుగంటలో డాక్టరుగారొచ్చేత్తారు" అన్నాడు.

అప్పటిదాకా 'డాక్టరుగారెప్పుడొస్తారు' అని ఎన్నిసార్లు అడిగినా చెప్పని కామరాజుని చూసి మూతులు తిప్పుకున్నారు అక్కడున్న పేషెంట్లు.

తొమ్మిదిగంటలు కావస్తోంటే డాక్టరు గారొచ్చారు, హీరోహోండా బండిమీద. వార్డు బాయ్ గబగబా వెళ్లి ఆయన చేతిలో బండి పట్టుకుని, దాన్ని జాగ్రత్తగా లోపలికి నడిపించు కుని వచ్చి, చెట్టుపక్కన శుభ్రంగా ఉన్న స్థలంలో, అక్కడ కూర్చున్న పేషెంట్లను లెమ్మని చెప్పి, బండి స్టాండు వేశాడు. దాని ప్రక్కనున్న బాక్సులోంచి వాటరు బాటిలూ, ఫ్లాస్కు హాట్ ప్యాకూ తీసి లోపల పెట్టాడు భద్రంగా.

డాక్టరుగారు లోపలకెళుతూ ఒక్కసారి జనాన్ని కలయచూశాడు. డాక్టరుగారిని చూడ గానే పేషెంట్లు లేచి నిల్చున్నారు. తుపాకి ఉరఫ్ గౌరమ్మ లేవలేదు. నీరసంగా ఉండడం చేత కూర్చుండిపోయింది.

ఆరోజు పేషెంట్లు చాలామంది కని పించేసరికి డాక్టరుగారికి ముందే చిరాకొచ్చే సింది. ఆయన లోపలకొచ్చేసరికి లైటూ, ఫ్యాను వేసి ఉంచాడు కామరాజు.

"ఏంటయ్యా? పొద్దున్నే ఇంతమంది పేషెంట్లున్నారు?" కుర్చీలో కూర్చుంటూ డాక్టరుగారన్నారు.

"అవునండి.... ఊళ్లోను, చుట్టుప్రక్కల జొరాలెక్కువగా ఉన్నాయండి."

డాక్టరుగారు మాట్లాడలేదు. పేపరు అందుకుని చూశారు.

బయట పేషెంట్లు డాక్టరు గారి పిలుపు కోసం అన్నట్లు రెడీగా ఉన్నారు. ఆయన రూములోంచి బయటకు వచ్చిన కామరాజును బ్రతిమాలుకోసాగారు.

"యిదిగో.... బాబూ నేనొచ్చేటప్పటికి ఎవరూ రాలేదు. ముందు నన్ను పంపించు...."

"బాబ్బాబు. కావరాజూ.... పిల్లల్ని యింటికాడొదిలొచ్చా. మూడుకిలోమీటర్లెల్లాలి... కాత ముందు పంపుబాబూ..."

"రాజుగోరూ... పానం అస్సలు బాగు

లేదు. కూర్చోలేకుండున్నాను. కాతంత దయ సూడు నాయనా... నీకు పుణ్యముంటది...."

అటు నర్సు కృష్ణాబాయిని, ఇటు కామరాజునీ వేడుకుంటున్నారు. బ్రతిమలాడు తున్నారు.

డాక్టరుగారు పేపరు ఓసారి అమూలాగ్రం తిరగేశారు. బెల్లుకొట్టారు. లోపలికొచ్చిన కామరాజుని 'పేషెంట్లని పంపమని' చేత్తో సైగచేశారు.

కామరాజు ఓ పేషెంటుని పిలిచి చెయ్యి వెనక్కి పెట్టాడు. ఆ పేషెంటు చటుక్కున లేచి, ఎవరికీ తెలీదన్నట్టు కామరాజు చేతిలో ఏదో పెట్టి డాక్టరుగారి గదిలోకి వెళ్లింది.

డాక్టరుగారి కుర్చీకి పక్కనున్న స్టూలు మీద కూర్చుని ఆమె తన శారీరక బాధలు చెప్పుకుంటున్నది. ఆయన ఆమె చెయ్యి పట్టుకుని చూడలేదు. సెతస్కోపుతోనూ చూడలేదు. ఇంకా ఆమె చెప్పడం పూర్తికాలేదు. ఆయన మందులు రాసేసిన చీటీ ఆమె చేతిలో పెట్టారు.

చేసేది లేక ఆమె లేచి మందులు ఇచ్చే గదికి వెళ్లింది. అక్కడ చిల్లర ఇచ్చింది ఎవరికీ తెలియకుండా ఇస్తున్నట్లు. మందు బిళ్లలిచ్చి 'ఇంజెక్షన్ చేయించుకో' అన్నాడు. కృష్ణాబాయి దగ్గరకొచ్చింది. బెజవాడ కనకదుర్గ గుడిలో కొబ్బరికాయ కొట్టే చోట రూపాయి ఇచ్చినట్లు కృష్ణాబాయికీ ఇచ్చింది.

సీనియర్ నర్సు కనుక మొహమాటాలుండవు. ఆమె ఇంజెక్షన్ చేశాక జబ్బ రుద్దుకుంటూ బయటకు వచ్చింది.

ఆసుపత్రికొచ్చిన పేషెంట్లందరి పరిస్థితీ అదే. కాకపోతే కొంచెం డబ్బు రాల్చగల పేషెంట్లకు ప్రత్యేక ట్రీట్‌మెంటు కోసం ఇంటికి రమ్మంటారు డాక్టరుగారు. వీలైన మేరకు టెస్టులు, మందులు మాత్రం ఈ ఆసుపత్రిలోనే వాడుతుంటారు.

నలుగురు పేషెంట్లను చూశాక డాక్టరుగారికి అలసటొచ్చింది.బాయ్‌ని పిలిచి ప్లాస్కులో కాఫీ పోయించుకుని తాగుతూ మళ్లీ కాస్సేపు పేపరు చూడసాగారు.

ఇంతలో బయట కోలాహలంగా ఉంటే వార్డు బాయ్ రోడ్డు మీదకు పరుగెట్టుకెళ్లి చూసొచ్చాడు.

"యేట్రాగొడవ?" అనడిగింది తుపాకి.

"ఎర్రినాయుడి ఎలచ్చన్ల పెచారం" చెప్పాడు బాయ్.

"యిప్పుడెలచ్చన్లేట్రా?"

"ఆయన రాజీనామా చేశారు కదా! అందుకు మళ్లీ ఎలచ్చన్లు" అనేసి వార్డు బాయ్ లోపలికి వెళ్లిపోయాడు.

"అల్లకేం పన్లేదల్లె వుంది" తుపాకి అన్నది.

కాంపౌండరు కామరాజు తుపాకిని పిలిచాడు.

ఆమె నెమ్మదిగాలేచి లోపలికి వెళ్లింది. ఆమె వస్తుంటేనే డాక్టరుగారి చెవిలో చెప్పాడు కామరాజు. "దీనిదగ్గర కాస్త జాగ్రత్త సార్... పేరే తుపాకి"

"అదేం పేరయ్యా..." డాక్టరు ఆశ్చర్యంగా అన్నాడు.

"అసలు పేరెవరికి తెల్దండి... తేడా వత్తే కడిగేత్తదండి"

"సరే సరే !"

తుపాకి స్టూలుమీద కూర్చుంది. శరీర బాధలు చెప్పుకుంటోంది.

ఇంతలో ఆసుపత్రి ఆవరణంతా పార్టీ కార్య కర్తలతోను, జెండా కర్రలతోను నిండిపోయింది.

డాక్టరుగారు కామరాజును పిలిచి ఆ గందరగోళం ఏమిటోచూడమన్నారు. ఈలోగా వార్డుబాయ్ వచ్చి : "ఎర్రినాయుడి గారి ఎలచ్చన్ల ప్రచారం సార్!" అన్నాడు.


అప్పటికే ఎర్రినాయుడుగారు ఆసుపత్రి ఆవరణలోకి మందీమార్బలంతో రానే వచ్చేశారు. అక్కడ ముక్కుతూ మూలుగుతూ ఉన్న వాళ్లందరికీ చేతులు జోడించి నమస్కారాలు పెడుతున్నారాయన. అదే సమయంలో కార్యకర్తలు అందరి దగ్గరికీ వెళ్లి "అమ్మా... అక్కా... అన్నా... తాతా...ఓ అయ్యా....మన పెద్దన్నకే వోటె య్యాల.. గుర్తు గుర్తెట్టుకోండి..." అంటూ వాళ్లూ దణ్ణాలు పెడుతూ, గడ్డాలు పట్టేసుకుంటున్నారు.

అందరికీ ఎర్రినాయుడుగారు దండాలు పెట్టడం అయిపోయాక, ఆసుపత్రి భవనాన్ని, ఆవరణనీ పరకాయించి చూశారు.

అప్పటికి డాక్టరుగారు తమసిబ్బందితో సహా, చూస్తున్న పేషెంటు గౌరమ్మ ఉరఫ్ తుపాకితో సహ బయటికి వచ్చి ఎర్రినాయుడు గారికి నమస్కరించి వినయంగా నిల్చున్నారు.

"చూడండి డాక్టరుగారూ ! ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతున్నదీ హాస్పటల్! ఆరోగ్యాలయం ఇలాగేనా ఉండాల్సింది?...." ఎర్రినాయుడుగారు పెదవి విరిచారు. ముఖం చిట్లించారు....

"చూడండి. ఈ ముసలమ్మని... ఎక్కడన్నా అరకిలో కండ ఉందా?... చూడండి ఆ పిల్లగాణ్ని.... పౌష్టికాహారం ఇవ్వగలుగు




జులై 7,2007న ప్రముఖ కవి డాక్టర్ కాసుల లింగారెడ్డి రచించిన 'ఎన్నాద్రి' కవితా సంకలనాన్ని హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వరవరరావు ఆవిష్కరించారు. చిత్రంలో ఎడమ నుండి కుడికి వరుసగా పాపినేని శివశంకర్, శివారెడ్డి, వరవరరావు, డాక్టర్ కాసుల లింగారెడ్డి, నందిని సిధారెడ్డి ఉన్నారు.

# "రేపటి స్వప్నం"

'పాపా లోపలికి పో, బాబూ నువ్వెళ్ళి ఆడుకో'
ఏమిటీ వివక్ష - ఎందుకీ శిక్ష
అని ఆక్రోశించి అరిచిననాడు
'నువ్వేనా ! మేం పడలేదా
దిగి వచ్చావా ! ఇది పురుషలోకం '
తోటి స్త్రీల నిస్సహాయనొక్కులు
'ఉద్యోగం చేస్తా - వంటిల్లు సగమంటే
'మానెయ్ నే పోషించలేనా
అది మాత్రం వల్ల' కాదంటూ
జీవన సహచరుడి సుద్దులు
ఆఫీసులో అన్యాయాలకు గొంతెత్తి గీ పెట్టి
ఎవరి అడుగులకూ మడుగులొత్తనని
సొంత నైపుణ్యం చూపించబోతే
పనికి మాలిన సీటే నీ గతన్న సుపీరియరు
ఇంటా బయటా సుడిగుండంలో
చిక్కుకుని పోరాడి అలిసిపోతూ
పెదవి విప్పని వ్యధని
కంటి గడపదాటని కన్నీటిని
గుండె నింపుకున్న స్నృహని
చూపుతోనే సహానుభూతి చెంది
'మీ మూగవేదనకునే సాక్షిని
మీ ప్రగతి పథంలో నేచేయూతని'
అన్న మిత్రరత్నానివి నువ్వు
పురుషుల్లో వేరయిన పుణ్యమూర్తివి
మా రేపటి ఆశల ప్రతి రూపానివి
ఈ సహానత్వ పోరాట పుస్తకం
నీ స్నేహానికి అంకితం మిత్రమా !

**- అల్లూరి గౌరీలక్ష్మి**

తున్నామా?...." ఇటు తుపాకిని, అటు మరో పిల్లాణ్ణి చూపిస్తూ ఎర్రినాయుడుగారు చాలా బాధపడిపోయారు.

"మనం అన్నా... మన ప్రాంతమన్నా ఇటు ముఖ్యమంత్రిగ్గాని, అటు ప్రధానమంత్రిగ్గాని పట్టడం లేదు. అందుకే మనం పిడికిలి బిగించి పోరాడాలి. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలి..." ఎర్రినాయుడుగారు ఆవేశంతో ఊగిపోతున్నారు.

చుట్టూ ఉన్న జనం మధ్య మధ్యలో 'జిందాబాద్ ఎర్రినాయుడుగారు' అంటూ అరుస్తున్నారు.

"అందుకే మళ్లీ నేను ఎలచ్చన్నల నిలబడ్డా... ఈ జనం నా జనం..." అన్నారు.

"రెండేళ్ల కిందట గెల్చినావు గదా ఢిల్లీకో, గల్లీకో?" తుపాకి అన్నది.

"అవును అప్పుడు గెల్చిన... మీరంతా ఆశీర్వదించి నన్ను గెలిపించారు....కానీ వదరుబోతులు, స్వార్థపరులు నోటికొచ్చినట్లు మాట్లాడితే ఆళ్లకి బుద్ధి చెప్పాలని రాజీనామా చేసినా, మళ్లీ ఎలచ్చన్లలో నిలబడ్డా... మీరంతా నా యెనకున్నారు... ఆ వదరుబోతుల నోరు మూయించాలె. మనగడ్డ సత్తా చూపించాలె..." ఎర్రినాయుడు మళ్లీ ఆవేశంగా చెప్పుకుపోతున్నాడు.

రెండేళ్ల కిందట జరిగిన ఎన్నికల్లో ఆ నియోజకవర్గం నుంచి ఎర్రినాయుడు గెలిచాడు. ఆ తర్వాత జరిగిన రాజకీయ సమీకరణల్లో ఎర్రినాయుడి బావమరిది జెండా మార్చి అధికార పక్షంలోకి వెళ్లి ఓ కార్పోరేషన్‌కి చైర్మన్ అయిపోయాడు. అంత మాత్రాన ఎర్రినాయుడు తనకు పోయిందేమీ లేదనుకున్నాడు.

కానీ, బావమరిది అంతటితో ఊరుకోలేదు. ఎర్రినాయుడ్ని రెచ్చగొట్టాడు. పంచాయితీ వార్డుమెంబరు కూడా కాలేని ఎర్రినాయుడు తన చలవతో రాజకీయాల్లో ఎదిగాడని, నియోజకవర్గ ప్రతినిధి అయ్యాడనీ, అసలు ఆ ముఖం చూస్తే ఓట్లేసే వాడెవడనీ, దమ్ముంటే, రాజీనామాచేసి మళ్లీ గెలవమనీ... సవాలు మీద సవాలు విసిరాడు.

ఎర్రినాయుడికి ఊపిరి సలపనివ్వలేదు. దాంతో సవాలు స్వీకరిస్తున్నానన్నారు ఎర్రినాయుడుగారు. హితులు, సన్నిహితులు తొందరపడొద్దన్నారు. వెనకడుగేసే అవకాశం లేకపోయింది ఎర్రినాయుడికి. రాజీనామా చేసేశాడు.

మూడునెలలకి మళ్లీ ఉపఎన్నిక వచ్చేసింది. ఎక్కడెక్కడ ఓటర్లని వెతుక్కుంటూ మళ్లీ రోడ్డెక్కాల్సి వచ్చింది. జెండాల్ని, కార్యకర్తల్ని వెంటేసుకుని!

"అప్పుడు గెల్చినంక ఈ ఆసుపత్రి పైన అంతస్తు కడతానన్నావ్? మందులన్నవ్? మాకులన్నవ్? ఎక్స్‌రే యూనిట్లన్నవ్?.... ఆ ఖాళీస్థలంలో బడి కడ్తనన్నవ్?.... ఇయన్ని చెయ్యడానికి రెండేళ్లు టైం నీకు చాల్లేదా?" ఎర్రినాయుణ్ణి సూటిగా చూస్తూ తుపాకి అడిగింది.

తమనాయకుడు సమాధానం చెప్పాల్సి వచ్చేసరికి, ఆయన దిక్కులు చూస్తుండడంతో కార్యకర్తలకి కోపం వచ్చేసింది.ఆయన మందీ మార్బలానికి ఆవేశం వచ్చేసింది.

"ఏయ్ ముసిలీ! పెద్దాయన్నే పెస్నిత్తావ్?"

అంటూ ఓ చోటా నాయకుడు ముందుకు రాబోయాడు.

"ఏట్రా మీదికొస్తన్నావ్? కిర్స నాయిలు పోసి పెళ్లాన్ని చంపినోడివి. నువ్వో మడిసివా?" తుపాకి కాంర్రించి ఉమ్మేసింది నేలమీద.

ఆ మాటకి వాడు గబగబా వెనక్కి వెళ్లి జనంలో కలిసిపోయాడు. మరొక దేదో అనబోయాడు.

"నోర్ముయ్యరా ! నువ్వు కూడెట్టకపోతే నీ తల్లి అడుక్కుతింటోందిరా... నువ్వేం మడిసివిరా. నాకు సెప్పొచ్చావ్?" తుపాకి అనడంతో ఎర్రినాయుడు వాడిని వెనక్కి తోసేశాడు.

"అమ్మా... పెద్దమ్మా...మేం నీ ముందు చిన్నోళ్లం.... తిట్టకు.... దీవించాల...." రెండు చేతులు జోడించి గౌరవమ్మ ఉరఫ్ తుపాకికి నమస్కరిస్తూఅన్నాడు ఎర్రినాయుడు.

"యేటి దీవించేది? ఇట్టాంటోళ్లని యెనకాల తిప్పుకుంటూ అదిచేత్తా ఇది చేత్తానంటూ ఊరూర తిరుగుతున్నవ్.... మీ అయ్య జడ్పీ చైర్మన్ చేసిండు. ఆపైన మంత్రయ్యిండు. యేం దొరగబెట్టిండు? నువ్వు సర్పంచికాడ్నుంచి పెద్దోడివైపోయి మంత్రి పదవి యెలగబెట్టినవ్!? యేం వొరగబెట్టావ్?...."

తుపాకి కడిగేస్తుంటే ఎర్రినాయుడు పక్కచూపులు చూస్తూ ఎవరెవరికో నమస్కారాలు చేస్తున్నాడు.... మధ్య మధ్యలో "అది కాదు

పెద్దమ్మా...." అంటూ.

"ఆడెవడో యేదో అన్నాడని రాజీ నామా యిచ్చినవ్. రేపొద్దున్న మరెవరో యేదో అంటారు. మళ్లీ రాజీనామా యిత్తావా? ఎలచ్చన్లకి గవర్నమెంటోడికెంత కర్చవుద్దో తెల్సా నీకు? ఏడాదికేడాది ఎలచ్చన్లంటే వొట్లేత్తూ కూకోడానికి మాకేం పన్లేదనుకున్నావా?"

తుపాకి వాగ్దాటి ఆగడం లేదు. ఎర్రి నాయుడు గంగ వెర్రెలెత్తిపోతున్నాడు. అను చర ముఖ్యులు ఆయన చెవిలో గుసగుసలాడి, పెద్దగా జిందాబాద్ అని అరుచుకుంటూ ఎర్రినాయుడ్ని తోసేసినంత పనిచేశారు. దాంతో ఆయన తుపాకిని వదిలించుకుని బయట పడ్డాడు.

ఆయన బుర్రవాచిపోయింది. వారం రోజులుగా సాగిస్తున్న ప్రచారంలో ఎక్కడా ఏ చిన్నపాటి విమర్శ, ప్రశ్నలు ఎదుర్కోని ఆయనకి ఇంక ఆరోజు ప్రచారంలో పాల్గొనే ఓపిక లేక పోయింది.

"ప్రచారం మీరు సాగించండి" అన్నాడు అనుచరులతో.

మూడునిముషాల్లో కారు వచ్చి ఆయన ముందు ఆగింది. ఎక్కారాయన, ఆయనతో బాటు మరో ముఖ్య అనుచరుడూ కారెక్కాడు.

"ఈముసిల్ది ఎవత్తిరాబాబూ తుపాకిలా మాటలు పేల్చేసింది" కారు కదిలాక ముఖ్య అనుచరుడితో అన్నారు ఎర్రినాయుడు గారు.

"నిజమేనండి బాబూ! మాకయితే యిరగతందామనిపిచ్చింది" అనుచరుడన్నాడు.

"అందుకే మన రాజులు, నవాబులు, జమీందార్లు ఎక్కువమంది సత్రంలు కట్టిం చారు. కాని బడులు కట్టించలేదురా..." కారు కదిలాక ముఖ్య అనుచరుడితో అన్నారు ఎర్రినాయుడుగారు.

"అవునండి."

"చదువుకుంటే జనం తెలివిమీరి పోతారు. అందుకే ఇంక సర్కారు బడులు పెట్టకూడదురా?"

"సర్కారు పెట్టకపోతేనేవండి. ప్రైవేటు కాన్వెంట్లు, హైస్కూళ్లు, కాలేజీలు ఉన్నాయి కదండీ!"

"ఉంటే యేం? అక్కడ చదువుకున్నోళ్లు విదేశాల కెళ్లిపోతార్రా..."

"అవునండి.... ఆళ్లుపయోగపడేది మనదేశానిక్కాదు కదండి!?

## ఈ నెల మాటలు

If money is lost
Nothing is last
If health is last
something is lost
If character is last
Everything is lost

సేకరణ : భూషి కృష్ణదాసు...
హైదరాబాదు

మాటలు చెప్పే పెదవులకన్న
సేవలు చేసే చేతులు మిన్న

సేకరణ : గంగరాజు మోహనరావు...
తిరునింద్రవూరు

"Sister is someone who's always there
to talk understand and care,
sister like you are
wonderful and care"

సేకరణ : స్వరూపరాణి... ఒంగోలు

ఈనెల మాట శీర్షికకు మీకు నచ్చిన, మీరు మెచ్చిన
ఓ మంచి వాక్యాన్ని చినుకు కార్యాలయానికి
రాసి పంపించండి.

## వజ్రభారతి

నాదేశం
కవులకీ కళాకారులకీ
సంగీత సాహిత్య సంపన్నులకీ
ఆధ్యాత్మిక చింతనా పరులకీ
మానవత నిండిన మనుషులకీ
తల్లీదండ్రీ అన్నా చెల్లీ బంధాలకీ
అంకితభావం గల సతీ పతులకీ
సాంస్కృతిక విలువలకీ
ప్రపంచానికే ఆదర్శం -

తెల్లదొరల్ని తరిమేసిన గాంధీజీ
దేశాన్ని పునర్నిర్మించిన నెహ్రూజీ
పోరాటయోధుడు నేతాజీ
విప్లవయోధులు భగత్‌సింగ్ అల్లూరీ
రాజనీతి వేత్తలతో రాజిల్లే నా దేశం

త్యాగమూర్తి శాస్త్రీజీ
జాతీయస్ఫూర్తి ఇందిరాజీ
దళితోద్ధారకుడు అంబేద్కర్
పేదల పెన్నిధి పుచ్చలపల్లి
దేశభక్తికి నిర్దేశం నా దేశం
శత్రువుల పాలిటి కాళిక ఝాన్సీ
రుద్రుని స్త్రీరూపం రుద్రమదేవి
పట్టుదలకు పరాకాష్ఠ పల్నాటి నాగమ్మ
వీరనారీమణులు రాణించిన నా దేశం

శ్రామిక శక్తికి సంకేతం
మేధావుల ఆలోచనల భాండారం
వనితల ఉద్యమ సారధ్యం
దేశభక్తి అణుశక్తి సైనిక సంపత్తి
ప్రపంచానికే ఆకర్షణ నా దేశం
కాంతులు చిమ్మే విలువైన వజ్రం

గగనతలంలో దూసుకుపోయి
అంతరిక్షంలో పాతుకుపోయి
రెపరెపలాడుతోంది
నాదేశ పతాకం !

- వి. సూర్యారావు